## క్లుప్తంగా

### బలవంతంగా కండువా కప్పడం సరికాదు



టీడీపీలోకి వెళ్లి తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో సర్పంచు నాగమణిబాబు

కళ్యాణదుర్గం రూరల్: టీడీపీ నాయకులు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలకు బలవంతంగా పార్టీ కండువా కప్పడం సరికాదని కొత్తూరు సర్పంచ్ నాగమణిబాబు అన్నారు. మండలంలోని కొత్తూరు పంచాయతీలో పాపంపల్లికి చెందిన నాలుగు కుటుంబాలవారికి టీడీపీ నాయకులు ఆదివారం బలవంతంగా కండువా కప్పారన్నారు. గంటలోపు సర్పంచ్ నాగమణిబాబు సమక్షంలో అంజినప్ప, రామస్వామి, బ్రహ్మయ్య, మారప్ప వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో మహేష్, ఫణీకుమార్, రవి, ఆనంద్, గోపాల్, మల్లి, అనిల్ పాల్గొన్నారు.

### వైఎస్ జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



సిద్ధాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు విశ్వ

రాయదుర్గం(డి హీరేహాళ్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం డి హీరేహాళ్ మండలంలోని మలపనగుడి, సిద్ధాపురం, సిద్ధాపురం తండా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజ్ నాయక్, సర్పంచులు రుద్రేష్, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, హనుమంతరెడ్డి, పరవేశ్వర, ఎంపీటీసీలు కల్యం సురేష్, ఎర్రిస్వామి, బీసీసెల్ మండల అధ్యక్షుడు చంద్ర, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, నాయకులు బసవరాజు, అంజిరెడ్డి, రమేష్‌తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న చందన శివాజీ

కంబదూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులు తలారి రంగయ్య, శంకరనారాయణను గెలిపించాలని మహిళా నాయకురాలు చందన శివాజీ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని ఎర్రమల్లేపల్లి,రాంపురం,ఎగువపల్లి గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ఆమె ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మీదేవమ్మ, చెన్నయ్య, నాయకులుదొణస్వామి, రాజన్న, నారాయణ స్వామి, పాపన్న, భూషప్ప, నారాయణప్ప, నాగేంద్ర, మాధవ్, పవన్ పాల్గొన్నారు.

### అమిలినేని రోడ్‌షోకు అద్దె కార్యకర్తలు



యర్రగుంటలో డబ్బు పంచుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు రోడ్‌షోకు అద్దెకు కార్యకర్తలను తెస్తున్నారు. డబ్బులు ఎరవేసినా అంతంతమాత్రమే ప్రజలు వస్తున్నారు. ఆదివారం కుందుర్పి మండలం యర్రగుంటలో అమిలినేని ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. స్థానికంగా ప్రజలకు ముందుగానే రూ.300 నుంచి రూ.400 వరకు పంపిణీ చేశారు. ప్రస్తుతం వాట్సప్‌లో యర్రగుంటలో మహిళల డబ్బు పంపిణీ వీడియో హల్‌చల్ అవుతోంది.

### దశభుజ మహా గణపతికి విశేష పూజలు



పూజలందుకున్న దశభుజ మహా గణపతి

రాయదుర్గం టౌన్: పట్టణంలోని ఆత్మకూరు వీధిలో వెలసిన దశభుజ మహాగణపతికి ఆదివారం విశేష పూజలు జరిగాయి. ప్రతి ఆదివారం స్వామికి అభిషేకం, పూజలు నిర్వహిస్తారు. స్వామి వారి దర్శనానికి కర్ణాటక ప్రాంతం నుంచి కూడా అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

# ప్రగతి పథంలో సరిహద్దు పల్లెలు

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ చొరవతో మౌలిక వసతుల కల్పన
- రూ.24.53 కోట్లతో అభివృద్ధి పనులు
- ఏపీలో అభివృద్ధిని కొనియాడుతున్న కన్నడవాసులు



తిప్పనపల్లిలో నిర్మించిన హెల్త్ వెల్‌నెస్ సెంటర్

కళ్యాణదుర్గం: కర్ణాటక సరిహద్దులో ఉన్న పల్లెల్లో దశాబ్దాలుగా ఎన్నో సమస్యలు ప్రజలను వేధించేవి. టీడీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉండేవి.. ప్రజలు సంక్షేమ పథకాలు ఎరుగరు.. చేతుల కష్టంపై బతుకీడుస్తుండేవారు.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పల్లెల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. ప్రజలు పట్టణాలకు వెళ్లాల్సిన పనిలేదు.. సచివాలయ వ్యవస్థ ద్వారా సొంతూరులోనే అన్ని సేవలూ అందుతున్నాయి. ఆంధ్రా అంచున కర్ణాటకకు ఆనుకొని ఉన్న సరిహద్దు గ్రామమైన తిప్పనపల్లి అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. తిప్పనపల్లి సచివాలయ పరిధిలోని చిన్న బలపంపల్లి, పెద్ద బలపంపల్లి, అనుంపల్లి గ్రామాల ప్రజలు కూడా ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారు.

**తిప్పనపల్లిలో వైఎస్సార్‌సీపీ ప్రజలకు నేరుగా అందించిన పథకాల, లబ్ధి ఇలా మచ్చుకు కొన్ని...**

- వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 822 మందికి రూ.1,16,67,411 అందించారు.
- అమ్మఒడి పథకం ద్వారా చదువుకునే పిల్లల 437 మంది తల్లుల ఖాతాకు రూ.1,81,02,845 అందించారు.
- పంటల బీమా ద్వారా 1,083 మంది రైతులకు నేరుగా వారి ఖాతాలకు రూ.3,14,55,800 జమ చేశారు.
- జగనన్న వసతి దీవెన ద్వారా 166 మందికి రూ.19,60,867 జమ చేశారు.
- జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఉన్నత విద్యను చదివే విద్యార్థులకు 206 మందికి ఏకంగా రూ.43,23,445 జమ చేశారు.
- వృద్ధాప్యంలో ఉన్న అవ్వ, తాతలకు రూ.685 మందికి ప్రతి రూ.6,32,35,500లు వలంటీర్‌ల ద్వారా నేరుగా లబ్ధిదారుల చేతికి అందించారు.
- రైతు భరోసా పథకం ద్వారా రైతన్నలను ఆదుకునేలా 954 మంది రైతులకు రూ.4,97,50,500 అందజేశారు.
- సున్నా వడ్డీ పంట రుణాల ద్వారా అర్హులైన 287 మంది రైతులకు రూ.రూ.8,23,927 అందజేశారు.
- ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ 72 మందికి రూ.29,05,217 ఖర్చు చేశారు.
- వైఎస్సార్ బీమా పథకం ద్వారా 11 మంది అర్హులైన వారికి రూ.14,20,000 అందజేశారు.
- వైఎస్సార్ చేయూత పథకం ద్వారా 304 మంది లబ్ధిదారులకు రూ.1,27,31,250 ఖర్చు చేశారు.

**నాన్ డీబీటీ ద్వారా సచివాలయ పరిధిలో ఖర్చు చేసినది..**

- జగనన్న గోరుముద్ద ద్వారా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు 362 మందికి రూ.35,86,334 ఖర్చు చేశారు.
- ఇళ్లు లేని నిరుపేదలకు పక్కా ఇళ్లు కట్టిస్తూ 42 మందికి రూ.25,00,000 ఖర్చు చేశారు.
- చిరు వ్యాపారుల కోసం జగనన్న తోడు ద్వారా 89 మందికి సూక్ష్మ రుణాల కోసం రూ.16,57,091 ఖర్చు చేశారు.
- రేషన్ కార్డు లేని అర్హులైన వారికి 1200 రైస్ కార్డులు అందించి వారి కోసం రూ.2,62,12,800 ఖర్చు చేశారు.
- వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల పోషణ కోసం 81 మందికి రూ.15,17,130 ఖర్చు చేశారు.
- ఎంపీ తలారి రంగయ్య నిధులతో అనుంపల్లి గ్రామంలో దాహార్తి తీర్చేందుకు రూ.2.2 లక్షలతో తాగునీటి వసతి ఏర్పాటు చేశారు.
- తాగునీటి పథకానికి విద్యుత్ సౌకర్యం కోసం ఎంపీ నిధులతో తిప్పనపల్లిలో రూ.2.4 లక్షలు వ్యయం చేశారు.
- నాడు- నేడు పథకంలో భాగంగా గ్రామంలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను రూ.1,19,88,352 వ్యయంతో నిర్మించనున్నారు.
- ఇవేకాక గ్రామానికి అవసరమైన సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ వెల్‌నెస్ సెంటర్, నాడు-నేడు పథకం ద్వారా పలు అభివృద్ధి పనులు చేశారు.
- ఇలా మొత్తంగా డీబీటీ ద్వారా సచివాలయం పరిధిలో 7,317 మందికి ఏకంగా రూ.20,66,74,997 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా మొత్తం 2,196 మందికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.3,86,41,759 ఖర్చు చేసింది.

**ప్రజలు సంతోషంగా ఉన్నారు**

ఏపీలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో ఉన్న పరుశురాంపురం, పుట్లారహళ్లి, జాజూరు, పగడ్లబండ, కొర్నకుంట కర్ణాటక గ్రామాల ప్రజలు నివ్వెరపోతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమంతో ప్రజల సంతోషంగా ఉన్నారంటూ చెప్పుకుంటున్నారు. ఎలాంటి సిఫార్సులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రజల వద్దకు చేరడంతో ఏపీలో పథకాలపై కర్ణాటక ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

### మంచి చేసిన ప్రభుత్వాన్ని మరువకూడదు



గతంలో ఏ ప్రభుత్వమూ ఒకే గ్రామానికి ఇన్ని కోట్లు ఖర్చు చేసిన చరిత్ర లేదు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే కులాలకు, మతాలకు, రాజకీయ పార్టీలకతీతంగా ఊర్లో అందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చారు. ఏ ఇంట్లో అడిగినా జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకం అందుతుంది. ఊర్లోనే సచివాలయం, ఆర్‌బీకే, ఆస్పత్రి నిర్మించడం గొప్ప విషయం.మంచి చేసిన ప్రభుత్వాన్ని ఎవ్వరూ మరవకూడదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదికాలాలపాటు చల్లగా ఉండాలి.

– గంగన్న, గ్రామ సర్పంచు, తిప్పనపల్లి

### అప్పట్లో ఇబ్బంది పడ్డాం



మా గ్రామంలో ఒకప్పుడు మౌలిక వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డాం. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మా ఊరు అభివృద్ధి చెందింది. ఏ ప్రభుత్వం చేయని పనులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసింది. మా ఊర్లోనే సచివాలయం, రైతులకు ఆర్‌బీకే, ఆసుపత్రి నిర్మించారు. ఏ పథకం వచ్చినా వలంటీరు ద్వారా నేరుగా మా ఇళ్లకే అందిస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది.

– జాగులూరప్ప, స్థానికుడు, తిప్పనపల్లి



తిప్పనపల్లిలో నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకే కేంద్రాలు

# మేనిఫెస్టో ఓ పవిత్ర గ్రంథం



సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

- ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో ఓ పవిత్ర గ్రంథమని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పట్టణ, గుమ్మఘట్ట, కణేకల్లు, బొమ్మనహాళ్, రాయదుర్గం మండల కన్వీనర్లు అరవ శివప్ప, గౌని కాంతారెడ్డి, ఆలూరు చిక్కన్న, వాల్మీకి రామాంజనేయులు, జెడ్పీటీసీ మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, నాయకుడు పొరాళ్ల శివాతో కలసి మాట్లాడారు. మేనిఫెస్టో అంటే భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావిస్తూ ఇచ్చినవి, ఇవ్వని హామీలు కూడా 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. 2014 ఎన్నికల్లో జనసేన- బీజేపీ కూటమిగా చంద్రబాబు 650 హామీలతో మేనిఫెస్టో విడుదల చేసి, కనీసం ఆరు కూడా సక్రమంగా అమలు చేయలేకపోయారన్నారు. 2024 మేనిఫెస్టోలోనూ జగనన్న అనేక సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. గతంలో అమల్లో ఉన్న నవరత్న పథకాలన్నీ కొనసాగించనున్నట్లు తెలిపారన్నారు.

**టీడీపీ శకం ముగిసినట్టే..:** ఎన్నికల మేనిఫెస్టో తర్వాత టీడీపీ పరిస్థితి మరింత అగమ్యగోచరంగా తయారైందని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. చంద్రబాబు ఎన్ని హామీలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు. ఈ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో టీడీపీ శకం ముగిసినట్టేనన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మఘట్ట వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, కణేకల్లు మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, నేత్రపల్లి ఆర్టీ కాంతారెడ్డి, గోనబావి ప్రతాప్ రెడ్డి, కొత్తపల్లి సత్యానారాయణరెడ్డి, సచివాలయాల కన్వీనర్లు మురారి యదవ్, సుధాకర్‌రెడ్డి, కణేకల్లు పైనేటి తిమ్మప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు మెట్టు గోవిందరెడ్డి ప్రచారం**

రాయదుర్గం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సోమవారం ప్రచారం చేయనున్నట్లు మండల కన్వీనర్ హొన్నె మల్లికార్జున తెలిపారు. ఉదయం 6 గంటలకు ఆయతపల్లి, 74 ఉడేగోళం గ్రామాల్లో, సాయంత్రం 4 గంటలకు మల్లాపురం, మల్లాపురం తండా, మెచ్చిరి గ్రామాల్లో రోడ్ షో ద్వారా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

# ఆదరించండి..అండగా ఉంటా





ములకలేడులోని రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య , చిన్నమారుమూల గ్రామం గంటయ్యదొడ్డిలోని రోడ్‌షో దృశ్యం

- ఎన్నికల రోడ్‌షోలో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

శెట్టూరు: త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.. ప్రజలకు అండగా ఉండి, కళ్యాణదుర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం శెట్టూరు మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రామ్‌నంగర్, పెరుగుపాళ్యం, వడ్డేపాళ్యం, పర్లచేడు, బుడ్డయ్యదొడ్డి, గంటయ్యదొడ్డి, కాటప్పగారి తోట, ములకలేడు, గోవింద్‌నగర్, రంగయ్య పాళ్యం, అంబేడ్కర్ నగర్, తిప్పనపల్లి, ఓటుకాపురం, చిన్నబలంపల్లి, పెద్ద బలంపల్లి, అయ్యగార్లపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేత ఉమామహేశ్వనాయుడుతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు హారతులు, గజమాలలు, పూల హారాలతో ఘన స్వాగతం పలికారు.

**మాట తప్పని..మడమ తిప్పని నేత జగన్..**

ఎన్నికలకు ముందు అమలుకాని హామీలెన్నో ఇచ్చి ప్రజలను మోసం చేసే నేతలను చూశాం.. ఎన్నికలకు ముందు, తర్వాత సీఎం జగనన్నది ఒక్కటే మాట.. చేసేదే చెప్తారు.. చేయలేనిది హామీ ఇవ్వరు.. ఆయనది మాట తప్పని, మడమ తిప్పని నైజం అని ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య అన్నారు. చంద్రబాబు ఎప్పుడూ ప్రజల సంక్షేమాన్ని కోరుకోడని, సీఎం కుర్చీ కోసం జెండాలు జతకట్టాడని, నెరవేర్చలేని హామీలు ఇచ్చి ప్రజలను మరోమారు మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు.

**డేరా బాబా టెంట్లు తొలగించాలి...**

తెలుగుదేశం అభ్యర్థి సురేంద్రబాబును ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య డేరా బాబాతో పోల్చారు.. కళ్యాణదుర్గం ఓటరు కాని వ్యక్తి ప్రజలను మోసగించేందుకు ఊరి చివరి డేరాలు వేసుకున్నాడన్నారు. ముఖ్యమంత్రి జగనన్న కాలవలు తవ్వడానికి నిధులిచ్చినా, కాంట్రాక్టర్‌గా ఉన్న సురేంద్రబాబు పనులు చేయకుండా కళ్యాణదుర్గం రైతులకు అన్యాయం చేశాడన్నారు. ఇప్పుడు టిప్పర్లు, జేసీబీలు ఉన్నాయి, చెరువులకు నీళ్లు ఇస్తానంటే ఎవరు ఎవరూ నమ్మరని అన్నారు. టీడీపీ హయాంలోనే కళ్యాణదుర్గం ప్రజల అభివృద్ధిని కోరుకోలేదు, జగనన్న ప్రభుత్వంలో డబ్బులు ఇచ్చినా కాలువలు తవ్వలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, భారీ మెజార్టీతో గెలిపించి, ప్రజలకు మేలు చేయలేని డేరా బాబాను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గంలో రైతులు, రైతు కూలీలు, చేతి వృత్తులు, తాపీ మేస్త్రీలు, వ్యాపారులు ఇలా అందరి సంక్షేమాన్ని కోరుకుంటా, అన్ని వర్గాల వారికీ అండగా ఉంటానని రంగయ్య హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, కన్వీనర్ శివన్న యాదవ్, మాజీ సర్పంచ్ బొమ్మ రమేష్, నాయకులు రామకృష్ణ, హరినాథ రెడ్డి, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, వీరాంజనేయులు, మహాబలి, రామాంజనేయులు, సోమశేఖర్, వైస్ ఎంపీపీలు చెవుల కిష్టప్ప, ముత్యాలు, సర్పంచ్‌లు నాగరాజు, గంగన్న, పాలయ్య, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, బీటీ ప్రకాష్, నాయకులు గోవిందురాజులు, సోము, సంధ్యారాణి, నాగభూషణం, మన్సూర్, రంగనాథ, శ్రీనివాలసులు, రాజన్న, సిద్ధ, పూజారి పాలయ్య, మంజునాథ, అన్నీ గ్రామాలు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**నేడు ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య పర్యటన**

కుందుర్పి: మండలంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సోమవారం ప్రచారం చేయనున్నారు. ఉదయం 8 గంటలకు మండలపల్లి, ఆపిలేపల్లి, జానంపల్లి, మహంతపురం, కదరంపల్లి, కెంచంపల్లి, కలిమిగొలిమి, అప్పాజి పాళ్యం, కొలిమిపాళ్యం, జంబుగుంపల, వెంకటంపల్లి, నిజవళ్లిలో ప్రచారం చేయనున్నారు.

## టీడీపీ, కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



తిప్పనపల్లిలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి తలారి రంగయ్య



వైఎస్సార్‌సీపీలో చేరిన శివారెడ్డి మద్దతుదారులు

శెట్టూరు: మండలంలోని తిప్పనపల్లిలో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి సుమారు 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరాయి. వీరంతా ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, నాయకులు ఉమామహేశ్వర నాయుడు సమక్షంలో చేరారు. చాకలి గురుస్వామి, గొల్ల గురువయ్య, చాకలి లక్ష్మీదేవి, కురుబ రుణుకమ్మ, కురుబ చన్నమల్లప్ప, గొల్ల మల్లమ్మ, బడెద్దుల దుబ్బీరక్క, మాల ఈరన్న, మాల లోకమ్మ, గొల్ల చిత్తయ్య, గొల్ల నరసింహ, గొల్ల మొద్దుల ఈరన్న, గొల్ల కంపలప్పగారి చిత్తయ్య, గెండిమల్లప్పగారి చితయ్య, కురుబ కేశముష్టీరప్ప, బోయ రత్నమ్మ, గొల్ల బోరన్న, గొల్ల రవికుమార్, మాల భాగయ్య, మాల అక్కమ్మ, షకినమ్మ, ఖాసీంసాబ్ కుటుంబాలతో పాటు మరికొందరు పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, కన్వీనర్ శివన్న సర్పంచ్ గంగన్న, ఎంపీటీసీ బిటీ ప్రకాష్, నాయకులు మల్లప్ప, సిద్దలింగప్ప, దొడ్డయ్య, చాకలి సిద్ధ, కెంగ దొడ్డయ్య, శ్రీమూర్తి, చిదానంద, బోయ నాగరాజు, శీన తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని ఈస్ట్‌కోడిపల్లి మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి కుమారుడు శివారెడ్డి, అనుచరవర్గం ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు.

## భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం



మద్యం బాక్సులు చూపుతున్న సెబ్ సీఐ

రాయదుర్గం: గుమ్మఘట్ట మండలం మారెంపల్లి రైల్వే క్రాస్ వద్ద డంప్ చేసిన 23 మద్యం బాక్సులను సీజ్‌చేశారు. వివరాలను సెబ్‌సీఐ మురళీమోహన్ తెలియ జేశారు. కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం బాక్సులను స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. ఒక్కో బాక్సులో 96 ప్రకారం 2,208 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఆవులదట్లకు చెందిననారాయణ నాయక్‌ను అదుపులోకి తీసుకున్నా రు.

రాయదుర్గం రూరల్: కర్ణాటక మద్యం విక్రయిస్తున్న నాగభూషణంను ఆదివారం అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. చదం గొల్లలదొడ్డికి చెందిన నాగభూషణ ఇంటిని తనిఖీ చేయగా, 29 టెట్రా ప్యాకెట్లు పట్టుబడినట్లు తెలిపారు.

## కనుల పండువగా మల్లేశ్వరస్వామి రథోత్సవం



కంబదూరులో కనుల పండువగా జరుగుతున్న రథోత్సవం

కంబదూరు: మండల కేంద్రంలోని పురాతన ఆలయమైన మల్లేశ్వరస్వామి రథోత్సవం కనుల పండువగా జరిగింది. ఇటీవల భక్తుల విరాళాలతో నూతన రథం నిర్మించారు. ఆదివారం రథోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక ఆలయం నుంచి గ్రామ ప్రధాన వీధుల గుండా రథాన్ని లాగారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక ప్రాంతం నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు.

# గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



మహంతపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు



కళ్యాణదుర్గంలో ప్రచారం చేస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీలోని దొడగట్ట, పట్టణంలోని 20, 6, 7, వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ జయం ఫణి, కౌన్సిలర్ సురేష్, మున్సిపాల్ కోప్షన్ మెంబర్ సురేష్, తలారి శ్రీకాంత్, సుధీర్, అక్కులప్ప, నాగరాజు, మంజు, కిరటీ, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని మహంతపురం, కుందుర్పి గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, సర్పంచులు రామ్మూర్తి, జగన్, ఎంపీటీసీలు హనుమంతురాయుడు, ఈరన్న, నాయకులు లింగన్న, రాయుడు, ఓబిలేశ్, రాజేశ్, నరేష్, లక్ష్మణమూర్తి, పెద్ద ఓబిలేశు, నాగలక్ష్మి, రేవన్న తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు, ఈస్ట్‌కోడిపల్ల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు నరేంద్ర రెడ్డి, కేశవరెడ్డి, రామ్మోహన్, భీమలింగ, చిన్నఎర్రిస్వామి, వెంకటేశులు, రాజేశ్వరి, అక్కలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన ప్రమాదం

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని కొల్లాపురం గుడి సమీపంలోని ఓ ఇంట్లో ఆదివారం గ్యాస్ లీక్ అయ్యింది. స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గ్యాస్ లీకేజీని అరికట్టారు. సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించడంతో ప్రమాదం తప్పింది.